ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/54/2023**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 08.07.2023 (శనివారం) నుండి 12.07.2023 (బుధవారం) వరకు**

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 32 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నైరుతి ఋతుపవనాలు రాష్ట్రంలోనికి ప్రవేశించిన తరువాత తేలిక పాటి నేలల్లో 50 నుంచి 60 మి.మీ. మరియు బరువు నేలలో 60 నుంచి 75 మి.మీ వర్షపాతం నమోదైన తరువాత లేదా నేల 15-20 సెం.మీ. లోతు తడిసిన తరువాతనే రైతులు వర్షాధార పంటలైన ప్రత్తి, సోయాచిక్కుడు, మొక్కజొన్న, జొన్న, కంది, పెసర మొదలగు పంటలను విత్తుకోవాలి.
- రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఉరుములు పిడుగులు పడే సమయంలో రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను.

వరి

- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు స్వల్పకాలిక (120-130 రోజుల) వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.

- మెట్ట నారుమళ్ళలో వరి నారుమడి పోసుకునే ముందు, 3 గ్రా. కార్బండాజిమ్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసిన తరువాత నారుమడిలో చల్లుకోవాలి.
- జులై మాసం తెలంగాణ సోన (RNR 15048) వరి రకంతో నారుమడి పోయుటకు అనుకూలం.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రాష్ట్రంలో అక్కడక్కడ వరి పంటలో కాండం తొలిచే పురుగు గమనించడమైనది. నివారణకు, 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు లేదా 4 కిలోల క్లోరాంట్రనిలిప్రోల్ 0.4జి గుళికలను వేసుకోవాలి.
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.
- రైతులు 25-30 రోజుల వయస్సు గల దీర్ఘకాలిక వరి నారుమళ్ళను ప్రధానా పొలంలో నాట్లు వేసేందుకు ఇది అనువైన సమయం.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు గుంట నారుమడికి 400 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకలో కలిపి చల్లి నట్లయితే ప్రధాన పొలంలో పంటను 15-20 రోజుల వరకు కొన్ని రకాల పురుగుల నుండి కాపాడుకోవచ్చును.

**ప్రత్తి**

- ప్రత్తి పంటను జులై 15వ తేదీ వరకు దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా సాగు చేసుకోవచ్చు.
- ప్రత్తి వర్షాధార పంట కావున, రైతులు వారికి అనుకూలమైన బిటి రకాలను బోదెలు మరియు కాలువల పద్ధతిలో విత్తుకోవాలి.
- ఈ పద్ధతిలో విత్తడం ద్వారా భూమిలో ఎకువ తేమ నిలువ ఉండి పంట నీటి యద్దడిని తట్టుకుంటుంది.
- ఎక్కువ వర్షాలు పడినప్పుడు కూడా కాలువల ద్వారా నీటిని తీసివేయుటకు అనుకూలం.

## సోయాచిక్కుడు

- సోయాచిక్కుడు పంటను జులై మొదటి వారం వరకు విత్తుకొనుటకు అనుకూల సమయం.
- నీటి వసతి గల తేలికపాటి నేలలు కూడా సోయాచిక్కుడు సాగుకు అనుకూలం.
- ఎత్తు మడులు మరియు కాలువల (Broad Bed and Furrow – BBF) పద్ధతిలో విత్తుకున్నట్లయితే విత్తన మోతాదు తగ్గటంతోపాటు సరైన సాంద్రతలో మొక్కలు ఉండి, సాగు ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు వస్తాయి.
- ఈ పద్ధతిలో భూమిలో ఎకువ తేమ నిలువ ఉండి పంట నీటి యద్దడిని తట్టుకుంటుంది. అదేవిధంగా ఎక్కువ నీటిని పొలం నుండి తీసివేయటానికి కాలువలు ఉపయోగపడతాయి.

## మొక్కజొన్న

- మొక్కజొన్న పంటను జులై 15వ తేదీ వరకు మధ్య మరియు దీర్ఘకాలిక (90-100 రోజులు మరియు 100-120 రోజులు) రకాలను దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా విత్తుకొనుటకు అనుకూల సమయం.
- మొక్కజొన్న శాకీయ దశలో ఎక్కువ నీటిని మరియు ప్రత్యుత్పత్తి దశలో నీటి ఎద్దడిని తట్టుకోలేదు కాబట్టి పంటను బోదెలు మరియు కాలువల పద్ధతిలో సాగు చేసుకోవలెను.
- మొక్కజొన్నలో అక్కడక్కడ కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
- కావున రైతులు పంటను విత్తిన 15రోజుల వ్యవధిలో కత్తెర పురుగు నివారణ చెర్యలు చేపట్టాలి.

## కంది

- కంది పంటను జులై 15వ తేదీ వరకు దిగుబడిలో ఎటువంటి తరుగుదల లేకుండా సాగు చేసుకోవచ్చు.

- కందిని ఎకపంటగా లేదా ప్రత్తి, మొక్కజొన్న, జొన్న, సోయాచిక్కుడు, పెసలు మరియు మినుములతో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు.

## పెసర మరియు మినుము

- పెసర మరియు మినుము పంటను జులై 15వ తేదీ వరకు విత్తుకోవచ్చును.
- పెసర మరియు మినుమును ఎకపంటగా లేదా ప్రత్తి మరియు కందితో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు.

## మామిడి

- రైతులు కోత అనంతరం 25-30 రోజుల తరువాత ఎండు కొమ్మలను మరియు అడ్డంగా పెరిగిన కొమ్మలను కత్తిరించినట్లయితే గాలి మరియు వెలుతురు మొక్కకు బాగా లబిస్తుంది.
- తోటలో రాలిపోయిన, కుళ్ళిపోయిన, తెగుళ్ళు ఆశించిన కాయలతో పాటు ఎండుఆకులను మరియు కొమ్మలను సేకరించి తోటలకు దూరంగా కాల్చివేయాలి.
- కత్తిరింపులు తరువాత మామిడి తోటలో తగిన మోతాదులో పశువుల ఎరువులతో పాటు రసాయనిక ఎరువులను భూమిలో తేమ ఉన్నప్పుడు మొక్కలకు అందించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIV/54/2023**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

**FROM DATE: 08.07.2023(Saturday) TO 12.07.2023 (Wednesday)**

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, heavy rains occurred at isolated places and light to moderate rains occurred at few places over different parts of the State. The maximum and minimum temperatures ranged between $28^0$C to $38^0$C and $20^0$C to $26^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at few places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between $32^0$C to $25^0$C and $21^0$C to $26^0$C respectively.

## Weather based Agromet Advisories

- Take-Up sowing of rainfed crops like Cotton, Soybean, Maize, Jowar, Redgram, Greengram, Cotton etc., only after receiving cumulative rainfall of 50-60 mm in light soils and 60-75 mm in heavy soils or the soil should be wet up to top 15-20 cm after start of South-West monsoon rains in the State.
- In view of the thunderstorm forecast at isolated places, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheep's to take shelter under trees.
- Move away from water bodies, electric poles and wires.

## Rice

- Farmers are advised to take up the rice nurseries of short duration (120-130 days) varieties wherever sufficient water is available.
- Farmers are advised to treat the paddy seed with Carbendazim @ 3g per kg seed for dry nurseries.
- Advised to take up the paddy nurseries using Telangana Sona (RNR 15048) in the month of July.
- Incidence of Stem Borer was observed in rice. To control, apply Carbofuran 3G @ 10 kg or Chlorantriniliprole 0.4 G @ 4 kgs per acre.
- Farmers are advised to keep the paddy field bunds clean, in order to avoid Stem Borer and Blast disease during the crop season as the weeds act as alternate hosts.
- Farmers are advised to transplant the 25-30 days old seedlings of long duration varieties.
- Farmers are advised to apply the Carbofuran 3G granules @ 400 g per 100 square meters of nursery (1 Gunta) one week before pulling of the nursery.

## Cotton

- Farmer can sow the crop up to July 15th without any yield reduction
- Farmers advised to sow the crop on ridge and furrow method to conserve the moisture by selecting suitable BT varieties.
- This method of planting help the crop to with stand moisture stress condition as it conserve the moisture.
- This method also helps to remove excess water from the fields.

## Soybean

- Farmers can sow the crop up to July first week without any yield reduction.
- Light soils with assured irrigation are also suitable for soybean cultivation.
- Use Broad Bed Furrow (BBF) method of sowing to reduce seed rate, cost of sowing, with uniform germination and finally to get higher yields.

- By this method the crop can with stand moisture stress and at the same time furrows are useful to remove excess water from the fields.

## Maize

- Farmers can sow the crop up to July 15th with medium and long duration varieties (90-100 days and 100-120 days) without any yield reduction.
- Farmers are advised to raise the crop in ridge and furrow method to with stand excess moisture stress during the vegetative stage and less moisture stress at tasseling and silking stage.
- Incidence of Fall Army Worm in maize was observed. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
- Advised to take control measures against Fall Army Worm within 15 days after sowing.

## Redgram

- Farmers can sow the crop up to July 15th without any yield reduction.
- Crop can be sown either as sole crop or intercrop with Cotton, Maize, Jowar, Soybean, Greengram and Blackgram.

## Greengram and Blackgram

- Farmers can sow the crop up to July 15th.
- Crop can be sown either as sole crop or intercrop with Cotton and Redgram.

## Mango

- Farmers are advised to go for pruning of dried branches and Crisscross branches 25-30 days after final harvest to allow the proper distribution of solar radiation.
- Advised to collect the rotten fruits and fallen leaves and burn them outside the mango orchard.
- Farmers are advised to apply recommended dose of organic manure along with inorganic fertilizers after pruning when the soil is moist.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**